పెట్టుబడి..మొక్కుబడిగా..

- నత్తనడకన రైతు బంధు పంపిణీ
- రెండెకరాల్లోపు ఉన్నవారికే నగదు జమ
- మండలంలో మొత్తం రైతులు 14,114 మంది
- 9862 మంది రైతులకు గానూ రూ. 6.46 కోట్లు జమ
- మిగితా రైతుల ఎదురుచూపులు

సారంగాపూర్, జనవరి 25 : మండలంలో రైతుబంధు సాయం పంపిణీ నత్తనడకన సాగుతున్నది. ఇప్పటివరకు రెండెకరాల భూమి ఉన్న రైతులకు మాత్రమే డబ్బులు జమయ్యాయి. మిగతా రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి సాయం విడుదల చేస్తున్నామని నెలరోజుల క్రితం ప్రకటించింది. ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో రైతుల ఖాతాల్లో దానికి సంబంధించిన డబ్బు జమ కాలేదు. రెండెకరాల భూమి ఉన్న వారికి మాత్రమే పెట్టుబడి అందిందని రైతాంగం పేర్కొంటున్నది. ఈ నెలాఖరు వరకు అర్హులందరికీ రైతు బంధు అందిస్తామని ప్రభుత్వం చెబుతున్నది. ఇప్పటికే యాసంగి పనులు మొదలయ్యాయి. సాయం సకాలంలో అందక సాగు కోసం రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తున్నది. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు పథకం పేరును రైతు భరోసాగా మార్చింది. ఎకరం భూమికి ఒక్కో సీజన్‌లో రూ. 7500 వంతున సాయం అందిస్తామని ఎన్నికల ముందు ప్రకటించింది. రైతు భరోసా విధివిధానాలు ఇంకా ఖరారు కాకపోవడంతో ఈ సీజన్‌కు గానూ పాత విధానంలోనే ఎకరానికి రూ. 5వేల వంతున సాయం అందిస్తున్నది. సారంగాపూర్ మండ లంలోని 32 గ్రామపంచాయతీల్లో 14,114 మంది రైతులు ఉన్నారు. ఈ సీజన్‌కు గానూ రూ. 17.30 కోట్ల మేర పెట్టుబడి సాయం రైతాంగం ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది. ఇప్పటి వరకు 9862 మంది రైతులకు గానూ రూ. 6.46 కోట్ల డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేశామని సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు. మిగతా 4252 మంది రైతు లకు గానూ రైతు బంధు సాయం అందాల్సి ఉంది. అయితే ఎకరంలోపు ఉన్న కొంత మంది రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ కాలేదని పేర్కొంటున్నారు. పెట్టు బడి సాయాన్ని ఐదెకరాలకు కుదించడం, ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయపు పన్ను చెల్లిం చే వారు, బడా వ్యాపారులు, ఆర్థికంగా వృద్ధి చెందిన వారికి ఇవ్వకూడదనే డిమాండ్ ముందు నుంచి వినిపిస్తున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇదేమీ పరిగణనలోకి తీసుకోకుండా భూమి ఉండి పట్టాపాసు పుస్తకం పొందిన ప్రతి ఒక్కరికీ రైతుబంధు నిధులు జమ చేసింది. వందల ఎకరాల భూమి ఉన్న రైతులు, వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు, ఉన్నతాధి కారులు, రాజకీయ నాయకులకు కూడా పెట్టుబడి సాయం తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసా కింద అందించే సాయం విషయంలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా సాగుతుందని ప్రకటించారు. యాసంగి సీజన్ సమయం మొదలు కావడంతో ఇప్పుడు విధివిధాలు రూపొందించి సాయం జమ చేయాలంటే ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో ప్రస్తుతం పాత పద్ధతిలోనే నిధులు జమచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వర్షాకాలంలో సీజన్ వరకు కొత్త మార్గదర్శ కాలతో పెట్టుబడి సాయం జమ చేసే అవకాశం ఉంది. పాత పద్ధతిలోనైనా మెజార్టీ రైతులకు సాయం అందలేదు. ప్రభుత్వ ఖజానాలో నిధుల కొరత వల్ల జాప్యం జరుగుతున్ననే అభిప్రాయం అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వం స్పందించి పెట్టుబడి సాయం త్వరగా అందించాలని అన్నదాతలు కోరుతున్నారు. ఈ విషయమై ఏవో రాజశేఖర్‌రెడ్డిని వివరణ కోరగా ప్రభుత్వం నుంచి 9862 మంది రైతులకు మాత్రమే రైతుబంధు సాయం ఖాతాల్లో జమ చేశారని పేర్కొన్నారు. మిగతా రైతుల సాయం పెండింగ్‌లో ఉందని తెలిపారు.

ఎన్‌సీసీ కెడెట్లకు ఏ సర్టిఫికెట్ పరీక్షలు

కెడెట్‌లకు పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులు

నిర్మల్ అర్బన్, జనవరి 28 : నిర్మల్ సెక్టార్ పరిధిలోని ఎన్‌సీసీ కెడెట్‌లకు ఆదివారం ఏ సర్టిఫికెట్ పరీక్షను అధికారులు నిర్వహించారు. స్థానిక రవి పాఠశాలలో నిర్వహించిన ఈ పరీక్షలకు కస్బా హైస్కూల్, జుమ్మెరాత్ పేట్, రవి పాఠశాల, కుభీర్, గుండంపల్లి, నర్సాపూర్, పొన్కల్, లెఫ్ట్ పోచంపాడ్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఉదయం రాత పరీక్ష, మధ్యాహ్నం ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ఏ సర్టిఫికెట్‌ను అందిస్తామని ఫస్ట్ ఆఫీసర్ నాయన్న తెలిపారు. ఈ సర్టిఫికెట్‌తో విద్యార్థులకు చదువు, పోటీపరీక్షలు, ఉద్యోగాలు, ఆర్మీలో తగిన ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు పూర్ణ చందర్, కే శ్రీనివాస్, సాయినాథ్, శ్రీనివాస్, ఆర్మీ అధికారి ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పురస్కారం అందజేత

కార్యక్రమంలో పాల్గొన్న బీ వెంకట్

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 28: నిర్మల్ కు చెందిన ప్రముఖ పద్యకవి బీ వెంకట్‌కు శతావధాన పృచ్ఛక సన్మాన పురస్కారం లభించింది. హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ దేవులపల్లి రామానుజారావు కళామందిర్‌లో దర్శనమ్ ఆధ్యాత్మిక మాస పత్రిక ఆధ్వర్యంలో 26 నుంచి 28 వరకు జరిగిన శతావధానంలో బీ వెంకట్ పాల్గొని పలు అంశాలపై ప్రశ్నలు సంధించారు.

పేదలకు చేయూతనందించాలి

కుభీర్, జనవరి 28 : పేదలకు చేయూత నందించాలని తపస్ జిల్లా కార్యదర్శి జీ రాజేశ్వర్ పేర్కొన్నారు. పార్డి(కే), జాంగాం గ్రామాల్లో ఆదివారం పారిశుధ్య కార్మికులకు గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్, శీల మల్లిక్ హైదరాబాద్ వారి సంయుక్త సహకారంతోస్థానిక నాయకులతో కలిసి దుప్పట్లను పంపిణీ చేశారు. సర్పంచ్‌లు పీ మీరా, ముజాహిద్ ఖాన్, సహకార సంఘం కార్యదర్శి ఎగ్గం క్రాంతి కుమార్, సాంగ్వి పాఠశాల హెచ్ఎం రాసమల్లు రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ బీ శంకర్, బండెల సత్యనారాయణ, ఎన్టీ ఎస్ ఆర్ సాజిద్, బియ్యా పాల్గొన్నారు.

స్టాఫ్‌నర్సులకు హాల్ టికెట్ వెరిఫికేషన్

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 28 : నిర్మల్ జిల్లా నుంచి నూతనంగా సెలక్టయిన 161 మంది స్టాఫ్ నర్సులకు సోమవారం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో హాల్ టికెట్ వెరిఫికేషన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ హాల్‌టికెట్స్‌తో పాటు రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు తీసుకురావాలని సూచించారు. సెలక్టయిన స్టాఫ్ నర్సులందరికీ జనవరి 31 న లాల్ బహదూర్ స్టేడియంలో ముఖ్యమంత్రి నిర్వహించే సమావేశానికి హాజరు కావాలని పేర్కొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం

కుభీర్ : ఒక చోట చేరిన 2000-2001 పదో తరగతి పూర్వ విద్యార్థులు

లోకేశ్వరం : ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

కుభీర్, జనవరి 28 : కుభీర్‌లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2000-2001 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆ పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. నాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. విద్యా బుద్ధులు నేర్పిన గురువులు మహేశ్వర్, ఎర్రన్న, దత్తాత్రి, లింగన్న, రమేశ్, ప్రేం సాగర్, దొంతుల బాలా జీ, ఆర్ బాలాజీ, నాగనాథ్ అటెండర్, హైస్కూల్ హెచ్ఎం జే సాయన్నను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. సుమారు 80 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. అందులో ఆసం దత్తాత్రి, నాగేందర్, అల్కే దత్తు, అల్కే పోతన్న, సతీశ్, శీలార్ గంగాధర్, కందుర్ దిగంబర్, సదాశివ్ పటేల్, మధుసూధన్,తదితరులు పాల్గొన్నారు.

మన్మద్‌లో..

లోకేశ్వరం, జనవరి 28 : లోకేశ్వరం మండలం మన్మద్ సెకండరీ పాఠశాలలో ఆదివారం 2003- 2004 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ప్రధానోపాధ్యాయులు దేవన్న, ఉపాధ్యాయ సిబ్బంది కలిసి ఘనంగా నిర్వహించారు. అనాటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు. గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దేవన్న, సురశేఖర్, గజేందర్, రాజేశ్వర్, ఎం. రాజు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగం సాధించిన మహిళలు

నర్సాపూర్(జీ), జనవరి 28 : మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్ మెంట్ బోర్డు ఆదివారం విడుదల చేసిన ఉద్యోగ ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన ముగ్గురు మహిళలు నర్సింగ్ ఆఫీసర్లుగా ఉద్యోగం సాధించారు. జామిడి స్వరూపరాణి,సుంకలీలావతి, కల్యాణి ఎంపికయ్యారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ఆరె మరాఠా సంఘం కార్యవర్గం

ఎన్నికైన నూతన కార్యవర్గం

భైంసా, జనవరి 28 : మండలంలోని మహాగాం గ్రామ ఆరె మరాఠా సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఎస్ సురేశ్ పాటిల్, అధ్యక్షుడిగా ఎస్ విఠల్ పాటిల్, ఉపాధ్యక్షుడిగా జే ఉదయ్ పటేల్, ప్రధాన కార్యదర్శిగా గణేశ్ పాటిల్, సహా కార్యదర్శిగా బాలాజీ పాటిల్, కోశాధికారిగా ఓంకార్ పాటిల్, సభ్యులుగా కైలాస్ పాటిల్, దేవిదాస్ పాటిల్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక రాష్ట్ర ఆరె మరాఠా సంఘం ఉపాధ్యక్షుడు ఆనంద్ రావు పాటిల్, జిల్లా అధ్యక్షుడు జేకే పటేల్, డివిజన్ అధ్యక్షుడు కే, రఘువీర్ పాటిల్, భైంసా గౌరవ అధ్యక్షుడు జాదవ్ పుండలిక్ రావు పాటిల్, వివిధ మండలాల అధ్యక్షులు, మరాఠా పెద్దలు, యువకుల సమక్షంలో నిర్వహించారు.

మక్క పంట ధ్వంసం

కుంటాల, జనవరి 28 : మండల కేంద్రంలో రైతు అరిగెల రాజన్న తన సొంత రెండు ఎకరాలు, కౌలు భూమి ఐదు ఎకరాల్లో మక్క పంట సాగు చేశాడు. పంట రక్షణకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేశాడు. శనివారం రాత్రి పందులు విద్యుత్ సోలార్ ఫెన్సింగ్‌ను ధ్వంసం చేసి ఒక ఎకరం వరకు మక్కజొన్న పంటను ధ్వంసం చేశాయని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. పందుల పాదముద్రలను చూస్తే 20 నుంచి 30 వరకు పంటపై దాడి చేసి ఉంటాయని రైతు తెలిపాడు. దీంతో రూ. 80 వేల పంట నష్టం జరిగిందని రైతు వాపోయాడు. అడవి పందులను కట్టడి చేయాలని రాజన్న కోరుతున్నాడు.

పందులు ధ్వంసం చేసిన మక్క పంట చూపిస్తున్న రైతు రాజన్న

పీచరలో కోతుల బెడద

పీచరలోని పాఠశాల వద్ద సంచరిస్తున్న కోతులు

లక్ష్మణచాంద, జనవరి 28 : మండలంలోని పీచర గ్రామంలో కోతుల బెడద తీవ్రంగా ఉంది. గ్రామంలోని పాఠశాల భవనాలపై కోతులు తరుచూ సంచరిస్తున్నాయి. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళన చెందుతున్నారు. గ్రామంలోని మహిళలు, వృద్ధులపై దాడి చేస్తూ గాయపరుస్తున్నాయి. కోతులను చూసి బయటకు వెళ్లడానికి ప్రజలు జంకుతున్నారు. ఇటీవల కోతుల బెడద మరీ ఎక్కువైంది. సంబంధిత అధికారులు స్పందించి కోతుల బెడద నుంచి రక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఉద్యమకారులను సర్కారు గుర్తించాలి

నిర్మల్ అర్బన్, జనవరి 28 : కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించాలని తెలంగాణ ఉద్యమ కారుల జేఏసీ అధ్యక్షుడు సామకిరణ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నిర్మల్‌లోని తెలంగాణ ఉద్యోగుల సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో లాఠీ చార్జీలతో అవస్థలు ఎదుర్కొన్నామని పేర్కొన్నారు. ఉద్యమ సమయంలో పాల్గొన్న వారిని గుర్తించి వారికి ఇంటి స్థలం, రూ. 25 వేల పింఛన్, ఉచిత బస్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికైన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న సభ్యులు

నూతన కార్యవర్గం..

నూతన కమిటీలను ఎన్నుకున్నారు. తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ అధ్యక్షుడిగా సామ కిరణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా గందం దేవీదాస్, ప్రధాన కార్యదర్శిగా రొడ్డ మారుతి, నర్సయ్య, కార్యదర్శిగా డాక్టర్ రాజేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. నిర్మల్ పట్టణ అధ్యక్షుడిగా కలీం హైమద్, ఉపాధ్యక్షులుగా తెలంగాణ షరీఫ్, ఇడగొట్టు సాయికృష్ణ, ప్రధాన కార్యదర్శిగా శివాజీ, సారంగాపూర్ మండల అధ్యక్షుడిగా సామల వీరయ్య, ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడిగా సయ్యద్ ఇస్మాయిల్, సుధీర్ కుమార్ లక్ష్మణచాంద మండల అధ్యక్షుడిగా గోపి గంగన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు.

పది విద్యార్థులకు నమూనా పరీక్షలు

నిర్మల్ టౌన్, జనవరి 28 : పదో తరగతి విద్యార్థులకు తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గిరిజన అశ్రమ పాఠశాలలో ఆదివారం నమూనా పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించడానికి ఇలాంటి నమూనా పరీక్షలు ఉపాయోగపడుతాయని గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి అంబాజీ నాయక్ పేర్కొన్నారు. నాయకులు శంభు, సత్యనారాయణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నమూనా పరీక్ష పత్రాలను చూపుతున్న అంబాజీనాయక్

డీడీఎన్ అర్చక జిల్లా అధ్యక్షుడిగా యోగేశ్ శర్మ

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 28 : దూప దీప నైవేద్య అర్చక జిల్లా అధ్యక్షుడిగా యోగేశ్ శర్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నిర్మల్‌లోని దేవరకోట వెంకటేశ్వర కల్యాణ మండపంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా సిరగె నరేశ్, ప్రధాన కార్యదర్శిగా జంగం లక్ష్మణప్ప, జిల్లా అధికార ప్రతినిధిగా కులకర్ణి సంతోష్, ఉపాధ్యక్షులుగా ద్యావ అర్జున్, జంగం మహంత య్య, జీ రాజేశ్వర్, సహాయ కార్యదర్శిగా జంగం మహేశ్, కోశాధికారులుగా విజయ్‌కుమార్, జంగం విశాల్, ప్రచార కార్యదర్శిగా నరసింహస్వామి, సోషల్ మీడియా కన్వీనర్‌గా ప్రశాంత్ కుమార్ ఎన్నికయ్యారు.

రజక సంఘం కార్యవర్గం

దస్తురాబాద్, జనవరి 28 : మండలంలోని రేవోజిపేట గ్రామంలో నూతన రజక సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడిగా మతలాపురం సత్తన్న, ప్రధాన కార్యదర్శిగా చంద నాగరాజు, సలహాదారులుగా సట్ల శ్రీనివాస్, రమేశ్, రాకేశ్, నరేశ్, లింగన్న, సభ్యులను ఎన్నుకున్నారు. వారిని శాలువా కప్పి సన్మానించారు.

టీఎన్‌జీవో యూనియన్

కడెం, జనవరి 28 : మండల కేంద్రంలో టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షురాలు గుడిసె సంపూర్ణ ఆధ్వర్యంలో ఆదివారం మండల టీఎన్‌జీవో యూనియన్‌ను ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా జాడి రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా నేదూరి విజయ లక్ష్మి, సలహాదారులుగా పీ రత్నమాల, నాయకురాలిగా సుగుణ (హరిజనవాడ), కమిటీ మెంబర్ కందుల సునీత, భాగ్యరేఖ, సెక్టార్ లీడర్ భూపేంద్ర కౌర్‌ను ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షురాలు వంగ వరలక్ష్మి, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు లీలారాణి పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

ఖానాపూర్ రూరల్, జనవరి 28: మండలంలోని రాజురా గ్రామంలో 2021-22లో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులు అధికారులు పరిశీలిస్తున్నారు. ఆదివారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు. కార్యదర్శి రవి, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

మాట్లాడుతున్న అడివయ్య

నిర్మల్ టౌన్, జనవరి 28 : దేశంలో మాతోన్మాద సామ్రాజ్య వాదాన్ని వ్యతిరేకంగా లెనిన్ స్ఫూర్తితో పోరాడాదామని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అడివయ్య పేర్కొన్నారు. ఆదివారం నిర్మల్‌లోని పార్టీ కార్యాలయంలో లెనిన్ జయంతి సందర్భంగా సెమినార్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యవసాయ విధానాలను నిరసిస్తూ బడుగులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌతం కృష్ణ, సురేశ్, సుజాత, తిరుపతి, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

న్యూ కిరాణా అసోసియేషన్ కార్యవర్గం

నిర్మల్ అర్బన్, జనవరి 28 : నిర్మల్ పట్టణ న్యూ కిరాణా అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆమెడ శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా పడిగెల లక్ష్మీనారాయణ, కోశాధికారి పూర్విందర్, గౌరవ అధ్యక్షుడిగా పాలిశెట్టి సురేందర్, ఉపాధ్యక్షులుగా ఎస్ నాగనాథ్, తోట చంద్రశేఖర్, జాప శ్రీనివాస్, రాజు, శ్రీరామ్, రాజ్ పురోహిత్, సంయుక్త కార్యదర్శి రమేశ్, నారాయణ, వెంకట రావు, కృష్ణ, శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. చిటికేషి హరికిషన్, సుదర్శన్, సతీశ్, మారుతి, అంగరవీందర్, సంతోష్, భూపేశ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

నూతన అధ్యక్షుడిని సన్మానిస్తున్న సభ్యులు

కరాటేలో క్రీడాకారుల ప్రతిభ

నిర్మల్ అర్బన్, జనవరి 28 : మంచిర్యాల జిల్లాలో కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జాతీయ కరాటే చాంపియనషిప్ 2024 పోటీల్లో నిర్మల్‌కు చెందిన క్రీడాకారులు ప్రతిభ చూపినట్లు కరాటే మాస్టర్ అమ్ముల భూషన్ తెలిపారు. స్థానిక ఎమెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు టోర్నమెంట్ నిర్వహకులు నాగలక్ష్మి, సరిశ్ నుంచి ప్రశంసా పత్రాలను శాన్విక, నర్సింహ, తనుశ్రీ, ఇర్ఫాన్, అమన్, అంజుకుమార్, రిశ్విత్, క్రియాన్స్, హర్షవర్ధన్, బహుమతు లను అందుకున్నారు. వీరిని రాష్ట్ర అధ్యక్షుడు తేజేందర్ సింగ్ బాటియ, రాజ్ కుమార్ అభినందించారు.